విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 02, మార్చి 2023

ప్రతి విద్యార్థి ఎదగాలి

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: ఇంజనీరింగ్ చదివే ప్రతి విద్యార్థి ఉపాధి కల్పించి స్థాయికి ఎదగాలని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాల ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ అనంతరాముడు 15 వ జన్మదిన వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని చైర్మన్ కేక్ కట్ చేశారు. అనంతరం ఉపకులపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కొలకలూరి ఇనాక్, రిటైర్డ్ ఐఏఎస్ సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ రమేష్ నాయుడు ,ప్రిన్సిపాల్ డా. వి. మూర్తి రావు ఖోకలే, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది గజ మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విజ్ఞానాన్ని సమాజ నిర్మాణానికి, దేశ అభ్యున్నతకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల చైర్మన్ అనంతరాముడు మాట్లాడుతూ విద్యార్థుల కలల సహకారానికి నిరంతరం సాధనతో విజయ శిఖరాలను అధిరోహించేందుకు నైపుణ్య ప్రమాణాలు, ఉపాధి కల్పన, ఉజ్వల భవితను అందిసున్నా మన్నారు. కార్పొరేట్ కంపెనీల వ్యూహాలకు తగ్గట్టుగా విద్యార్థుల్లో నైపుణ్య ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఉన్నామన్నారు.

ఎమ్మెల్సీ అభ్యరిని గెలిపించండి

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు బుధవారం బోగినేపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాప్తాడు మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సర్పంచ్ బండి ఉజ్జినప్ప, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, కురుబ సాధికారిత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, బీసీ సెల్ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గంగలకుంట కృష్ణ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దండు కేశవ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యాలు, పెనకలపాటి శివ, నారాయణ కాటమయ్య, నాగప్ప, రమేష్ నాయుడు, గేట్ సత్తి, రామనేపల్లి రాము, బుడగ రాజు తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల సమావేశ భవనంలో బుధవారం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు , ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు అభివృద్ధి పనుల గురించి చదివి వినిపించారు .ఈ సందర్భంగా బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు , అదేవిధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హసీనా బేగం , ఎంపీడీవో వెంకటేష్ , వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా , వెలుగు ఏపిఎం చంద్రశేఖర్ , సర్పంచ్ పందు అనురాధ ,తూట్రాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు , ఎంపీటీసీలు బొంబాయి బ్రదర్ వెంకట్ నాయుడు ,అవుకు నాగరాజు ,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీస్ పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్, ఆంజనేయ మన్యం వద్ద ఉన్న మైనార్టీ కస్తూరిబా స్కూల్, సజ్జలదిన్నెలోని జడ్పీహెచ్ స్కూల్ లలో బుధవారం ఎస్విఎస్ సేవాసమితి అధ్యక్షుడు మిద్దె శ్రీరామ్ రెడ్డిఆధ్వర్యంలో దాదాపు 220 మంది విద్యార్థులకు రాత పరీక్షల అట్ట, జామెట్రీ బాక్స్ స్కేలు, పెన్ను తదితర ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఇష్టంతో చదివి తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చుతూ తమ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కస్తూరిబా ఎస్ఓ పద్మవతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, సజ్జలదిన్నె స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ఎస్విఎస్ సేవ సమితి సభ్యులు గౌస్, లక్ష్మీ నారాయణ రెడ్డి ,వైభవ్ , చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ అందజేత

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రభుత్వం ఇవ్వకుంటే నెల నెల పింఛన్ డబ్బులు మేమందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు నెరవేర్చారు. మండలం పరిధిలో యర్రబోరేపల్లి గ్రామంలో గత నెలలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఉమామహేశ్వర నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ అంద మహిళ మరియమ్మ తనకు పెన్షన్ రావడంలేదని ఆవేదన చెందింది. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడ టగట్ట నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి అదిశేషు, క్లస్టర్ ఇం చార్జ్ ఇమ్రాన్ ఖాన్, టీసీ సెల్ మాజి అధ్యక్షుడు నాగేష్, మాజీ ఎంపీపీ చిత్తప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొజ్జప్ప , మల్రిస్వామి, ఈరన్న, ఖాదర్ వలి, బద్రి, గురుమూరి పాల్గొన్నారు.

కత్తి నరసింహారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులను సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్రలు,మొరళీ లు కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ఇరువురికి మొదటి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

మహిళ పాత్ర అత్యున్నతమైనది

విశాలాంధ్ర-రాప్తాడు: లింగ నిష్పత్తిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బయ్య దొర సూచించారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఐఓ డాక్టర్ యుగంధర్ తో కలిసి సందర్శించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ బాలికలకు మంచి విద్యను అందించడం ద్వారా సమాజం ప్రగతిలో నడుస్తుందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని.. కుటుంబాలలో మహిళ పాత్ర ఎంతో అత్యున్నతమైనదని పేర్కొన్నారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతను వివరించారు. బాల్య వివాహాలు, చిన్న పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేర మన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివకృష్ణ, సూపర్వైజర్లు అరుణ, లక్ష్మీనరసమ్మ, ఏఎన్ఎంలు లీలావతి, అనిత, స్టాఫ్ నర్స్ లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: వేసవి నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి సదపదాల్లో ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ రమేష్ అధికారులను కోరారు. బుధవారం బొమ్మనహాల్ లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9530 మంది రైతులకు రైతు భరోసా కింద నగదు జమ చేశానన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి ప్రభుత్వం జొన్నలు, పప్పు సెనగ కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం కొంటుందన్నారు. జొన్నలు క్వింటాలు రూ.2,970, పప్పు సెనగ కింటాలు రూ.5,335 రూపాయలు దాదాపు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నుండి కొంటుందన్నారు. మీ గ్రామాల్లో ఆర్బికే కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో షకీలా బేగం, వైద్యాధికారి మల్లేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, పి ఆర్ జె ఈ జగదీష్, ఆర్డబ్ల్యూజేఈ చైతన్య కుమార్ రెడ్డి, ఏపీవో సంజీవ్ కుమార్, వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్, ఎంపీటీసీలు సర్పంచులు, గాదిలింగ, కృష్ణ, తిమ్మక్క, కోటిరెడ్డి, వీరన్న గౌడ్, వన్నల్లి రామాంజనేయులు, పరమేష్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పై ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పై బుధవారం మండలంలోని గోనేహాల్ గ్రామంలో వైద్యాధికారి గీత భార్గవి ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం," వారోత్సవా లో వైద్య సిబ్బంది విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లను పుట్టనిద్దాం, చధవనిద్ధాం, ఎదగనిద్ధాం, నేటి ఆడపిల్ల రేపటి అమ్మ అని, అమ్మలెని సమాజం చూడలేమని, ఇంటికి దీపం ఇల్లాలు కావాలంటే ,బ్రూనహత్యలు చేయ రాధని బాల్య వివాహాలు చేయరాదని, పౌ స్టి కా హారం అందించాలని ,ఉన్నత చదువులతో నవ సమాజ నిర్మాణం చేయాలని ,చట్టాలను ఉపయోగించు కొని రక్షణ పొందాలని ,ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, ఎం ఎల్ హెచ్ పి గౌతమి, ఉపాధ్యాయులు బి సి హనుమంతప్ప, కాళీ దాసు, లక్ష్మి, ఆశ వర్కర్లు రళ, లావణ్య పాల్గొన్నారు.

కన్నుల పండువగా రథోత్సవం



విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లా ఉరవకొండలో ప్రసిద్ధి చెందిన గవి మఠ శ్రీస్థిత చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం వేలాది మంది భక్తుల కోలాహలాల మధ్య వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మేజర్ గ్రామపంచాయతీ వారు రథోత్సవం యొక్క అలంకరణకు పూల మాలలను స్థానిక కార్యాలయం నుంచి రథోత్సవం వరకు కూడా పుర వీధులలో మేళ తాళాలు తో తీసుకొచ్చారు. గవి మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి రథముపై కొలువు తీర్చారు. సాంప్రదాయ బద్ధంగా శాస్త్రక్తంగా పూజలు జరిపిన అనంతరం అశేష జన వాహిని చేసిన శివనామ స్మరణతో చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం కమనీయంగా సాగింది. రథోత్సవాన్ని తి లగించడానికి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం రథము పై పూలు పండ్లు విసిరి తమ మొక్కులను తీర్చుకున్నారు. రథోత్సవం ముందర మఠం ఏనుగు ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు ఉదయము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించడానికి క్యూ కట్టారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, అనంతపురం జిల్లా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి సతీమణి ఉమాదేవి, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర యువ నేత వై. ప్రణయ్ రెడ్డి, గవి మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతి కళ్యాణ స్వామి, గవి మఠం అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వీరితో పాటు స్వామివారిని దర్శించడానికి అనంతపురం జిల్లా నుంచి కాకుండా ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకొని మఠం అధికారులు చలువ పందిళ్ళు, తాగునీటి సౌకర్యాలను కల్పించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద సంఖ్యలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన గవిమఠ చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొని చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకముందు గవిమఠం అధికారులు, అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవిమఠం 8 వ పీఠాధిపతులు శ్రీ జగద్గురు చెన్నబసవ రాజేంద్రస్వామి వారిని కలిసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా దేవాలయ నిర్మాణం కు విరాళం అందించి మరోసారి మనసున్న మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప బుధవారం రాయదుర్గం మండలం డి. కొండాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న మైలార్ లింగేశ్వర స్వామి దేవాలయముకు రూ. 2100 లు విరాళం వితరణ చేశారు. ఆ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను తన స్వగృహంలో కలుసుకొని దేవాలయ నిర్మాణం గురించి వివరించి నిర్మాణ పనుల్లో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరడంతో ఆయన వారికి విరాళం అందించారు. సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా పుణ్య కార్యాలకు, సేవా కార్యక్రమాలకు, అన్న సంతర్పణ, నూతన దేవాలయాల నిర్మాణంకు, ఆలయాల పునరుద్ధరణకు అడిగిన వెంటనే కాదనకుండా విరాళాలు అందించే మీకు, మీ కుటుంబ సభ్యులకు కలకాలం ఆ భగవంతుడు ఆశీర్వాదాలు ఉండాలని విరాళం అందుకున్న కమిటీ సభ్యులు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

హాయిగా జీవించండి..... ముడిపడిన మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ దాంపత్య జీవితం సుఖమయప్రదంగా సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను దీవించారు.

ప్రజా ఉద్యమానికి తరలి వెళ్తుంటే అరెస్టులా

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: టిడ్కో గృహాలు,జగనన్న ఇళ్ళ పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ ఈనెల 2 న విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు సీపీఐ జిల్లా నేతలు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ కు ర్యాలీ గా వెళ్తున్న ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యవర్గ సభ్యులు కేశవ రెడ్డి, లింగమయ్య, మల్లికార్జున, గోపాల్,నగర సహాయ కార్యదర్శి అల్లిపీర సహా 30 మంది ఆపార్టీ నాయకులు కార్యకర్తలను బుధవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేసి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు 4 ఏళ్లుగా లబ్దిదారులకు స్వాధీన పరచకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు.గత ప్రభుత్వ హయంలో 90 శాతం పూర్తయిన ఇళ్ళను వైసిపి ప్రభుత్వం నిరుపయోగంగా మర్చిందన్నారు. దీంతో ఆయా గృహాల్లో గబ్బిలాలు నివాసముంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు సెంటు స్థలం కేటాయించి లక్షా ఎనభై వేలతో ఇళ్లు నిర్మించుకోవాలంటే పెరిగిన ధరలతో ఎలా సాధ్యమవుతుందో సీఎం జగన్ చెప్పాలన్నారు.జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు 5 లక్షల రూపాయాలు ఇవ్వాలని ఇసుక, సిమెంటు , స్టీల్, కంకర ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



యాడికి: పెద్దవడుగూరు మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో చలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న సిపిఐ నాయకులను బుధవారం పోలీసులు అడ్డుకొని ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు , పట్టణ ప్రాంతాలలో 2 సెంట్ల ఇంటి స్థలాలు కేటాయించాలని , అదేవిధంగా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించు ఒక లక్ష 80 వేల రూపాయలు ఏమాత్రం చాలదని , ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వము మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . మండల సహాయ కార్యదర్శి పోల రంగస్వామి ,క్రిష్టిపాడు శాఖ కార్యదర్శి అల్లబకాస్ ,అప్పేచెర్ల శాఖ కార్యదర్శి నారాయణస్వామి ,కొండపల్లి మండల ఉపాధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్ ,సహాయ కార్యదర్శి శేషు గౌడు ,మండల కమిటీ సభ్యుడు వెంకట రాముడు తదితరులు ఉన్నారు.

రాయదుర్గం టౌన్: సిపిఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, నాయకులను విజయవాడ మహా ధర్నాకు పోకుండా అరెస్ట్ దారుణమని, సిపిఐ నాయకులను రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేస్తూ నోటీసులు జారీ చేయడం ఎందుకని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున ప్రశ్నించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిపిఐ నాయకులను అరెస్ట్ చేసిన అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇల్లు లేని నిరుపేదలకు తామే పూర్తిగా బాధ్యత తీసుకొని పక్కా ఇళ్లను నిర్మిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత హామీలన్నీ విస్మరించరాన్నరు. అరెస్ట్ అయిన వారిలో సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి కోట్రేష్ , నాయకులు దుర్గన్న , నర్సింహులు ,తిప్పేస్వామి, నాగరాజు, ఎ ఐ ఎస్ ఎఫ్, ఎఐ వై ఎఫ్ నాయకులు అంజి, కుమార్, అనిల్ ,వీరేష్ ,నవీన్ దాదాపు 22 మంది ని అరెస్ట్ చెయ్యడం జరిగిందని తెలిపారు.

డి.హీరేహాళ్: సిపిఎం మండల కార్యదర్శి ఎన్. లోకేష్ మరియు సిపిఐ మండల కార్యదర్శి బి. హనుమంతులను బుధవారం ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇల్లు లేని నిరుపేదలకు తామే పూర్తిగా బాధ్యత తీసుకొని పక్కా ఇళ్లను నిర్మిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత హామీలన్నీ విస్మరించి దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు కూడా ఎక్కడా కూడా ఇల్లు నిర్మించిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన నోటి ద్వారా వచ్చినటువంటి మాటలు మేము లేవనెత్తుతు ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులో అణగదొక్కే పద్ధతిలో ముందుకు వెళ్తున్నారు. తప్ప ఎక్కడ కూడా వీరు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేకపోయారు.

కూడేరు: రెండో తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టిన సిపిఐ నాయకులు కార్యక్రమాన్ని అడ్డుకునే భాగంగా పోలీసులు బుధవారం నాడు కూడేరు మండలంలోని సిపిఐ నాయకులకు ముందస్తు నోటీసులు అందజేసి విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనరాదని పేర్కొన్నారు. ధర్నాలో పాల్గొంటే కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలియజేశారు. నోటీసులు అందుకున్న వారిలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమణ, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, మండల నాయకులు మంచినీళ్ల ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కరించడంలో చేతగాని ప్రభుత్వం ముందస్తు అరెస్టులు ముందస్తు నోటీసులు అందజేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

49 సార్లు రక్తదానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన అన్నలయ్య రఘు ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం చేసి ఆపదలో ఉన్న అనేక మందిని కాపాడి వారికి పునర్జనమని ఇచ్చారు. బుధవారం ఉరవకొండలో గవి మఠం రథోత్సవం సందర్భంగా వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రఘు పాల్గొని రక్తదానం చేశారు. ఓ పాజిటివ్ రక్తం గ్రూపు కలిగిన ఈయన అనేకమంది రోడ్డు ప్రమాదాల జరిగి ఆపదలో ఉన్నవారికి, రక్తహీనతతో బాధపడుతున్న అనేక మందికి కూడా ఈయన రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్నాము తముకు రక్తం కావాలంటే వెంటనే అక్కడికి చేరుకొని రక్తదానం చేస్తానని, అలాగే ఎక్కడ రక్తదాన శిబిరాలు నిర్వహించిన అక్కడికి వెళ్లి రక్తాన్ని దానం చేస్తానని తెలిపారు. అన్నలయ్య రఘును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవలసిన అవసరము ఉందని పలువురు ఆయనను ప్రసంశించారు.

రథోత్సవం సందర్భంగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ గవిమఠ శ్రీస్థిత చంద్రమౌళీశ్వర వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉరవకొండ ప్రభుత్వ హాస్పిటల్ అధ్వర్యంలో మఠం ఆవరణలో ఉచిత వ్యైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరం రెండు రోజులు పాటు భక్తులకు అందుబాటు లో వుంటుందని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ సాహితీ మరియు డాక్టర్ వినితా తెలియచేసినారు. ఈ వైద్య శిబిరం లో పట్టణ ఆరోగ్య కార్యక్తలు నిమ్మల వెంకటేష్, మోతి లాల్ నాయక్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ మమత, సులోచన మరియు ఆశా కార్యకర్తలు శిరీష, కళ్యాణి పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వరుని సన్నిధిలో జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-ఉరవకొండ: గవి మఠ రథోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ గవిసిద్దేశ్వర ఆలయంలో వెలిసిన చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. గవిమఠం విశిష్టత, చరిత్ర గురించి అర్చకులను అడిగి చైర్మన్ తెలుసుకున్నారు .అంతకముందు గవిమఠం అధికారులు,అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవిమఠం 8 వ పీఠాధిపతులు శ్రీ జగద్గురు చెన్నబసవ రాజేంద్రస్వామి వారిని కలిసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ జడ్పిటిసి సభ్యులు ఏసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -విడపనకల్లు: మండలం గడేకల్ గ్రామంలో ప్రతి ఇంటికి ఉచితంగా త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయ్యాలి అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గడేకల్ గ్రామంలో బీసీ కాలనీలో బుధవారం జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించడం జరిగింది. ఎంపీపీ కరణం పుష్పావతి, సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఓబులేష్, మాజీ సర్పంచులు కరణం భీమిరెడ్డి, మేకల పంపాపతి, వైకాపా నాయకులు ఉమాశంకర్, మాల్యం ఎర్రన్న, జయరాముడు, చిన్న తిమ్మన్న, సునీల్ రెడ్డి, మనోహర్, రాము పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 02, మార్చి 2023

ఛలో విజయవాడకి బయలుదేరిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-హిందూపురం: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి, హిందూపురం పట్టణ సమితి ఆధ్వర్యంలో విజయవాడకు బయలు సిపిఐ నాయకులు బయలుదేరారు. ఈసందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇండ్ల స్థలానికి విస్తీర్ణం గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు నుండి రెండున్నర సెంటుకు పెంచాలని, మున్సిపాలిటీ కేంద్రలలో ఒక సెంట్ నుండి రెండు సెంట్లు ఇవ్వాలని, లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని పెంచాలని, టీడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించాలని, జగనన్న లేఔట్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం కోసం తరలివెళ్లినట్లు తెలిపారు. సీనియర్ నాయకులు బాబు, పట్టణ కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, నరసింహులు, ఆర్ శివప్ప తోపాటు తదితరులు వెళ్లినారు.

జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయులపై అక్రమ కేసులు బలాయించడంతోపాటు చితకబాదిన సిఐ తమ్మిశెట్టి మధును విధుల నుంచి తప్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పల్లె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి, టిడిపి మధ్య జరిగిన ఘర్షణలకు పాత్రికేయులకు ఏమాత్రం సంబంధం లేనప్పటికీ వార్త కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై దానికి పాల్పడి నానా బూతులు తిట్టడం దారుణమన్నారు. సిఐ ఒక వీధి రౌడీలా ప్రవర్తించాడని ప్రజాస్వామ్యం మంట కలిపాడన్నారు. పైగా అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. పాత్రికేయులకు న్యాయం జరిగే వరకూ టిడిపి వారికి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆ సి ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర - హిందూపురం : జర్నలిస్ట్ లపై దాడులు చేసి వారిపైనే అక్రమ కేసులు పెట్టిన కదిరి సిఐ తమ్మిశెట్టి మధును వెంటనే సస్పెండ్ చేయాలని బుధవారం హిందూపురం ప్రెస్

క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రెస్ క్లబ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్ట్ లపై దాడులకు పాల్పడిన కదిరి సిఐ మధును వెంటనే సస్పెండ్ చేయాలని, విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు సుధాకర్, మేకల క్రిష్టప్ప, షబ్బీర్ లు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హిందూపురం జర్నలిస్టులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టిన ట్రాన్స్‌కో ఏఈ

విశాలాంధ్ర - అగళి : మండలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాన్స్కో ఎఇ శ్రీనివాస్ బాబు ముందస్తు చర్యలు చేపట్టారు. మండలవ్యాప్తంగా విద్యుత్ సరఫరా అవుతున్న, విద్యుత్ తీగల కింద చెట్లు చెట్లకొమ్మలను తొలిగించే పనులకూడా శ్రీకారం చుట్టారు. మార్చి, ఏప్రిల్ మాసం వర్షాకాలంసీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో చెట్లు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని భావించి ఎఇ శ్రీనివాస్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ తీగలకింద వున్నా చెట్లు చెట్ల కొమ్మలను తొలగించుతున్నారు.

వ్యక్తి అదృశ్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వ్యక్తి

అదృశ్యమైనట్లు కేసు నమోదు అయిందని ఎస్ఐ నరసింహుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన చింతకాయల రాము వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండే వాడిని,ఈ క్రమంలోనే గత రెండు రోజులు క్రితం సాయంత్రం 6 గంటలకు బజార్‌కి వెళ్లి తిరిగి ఎంతసేపటికి రాకపోవడంతో రెండు రోజులుగా బంధువులు, స్నేహితులు చుట్టుపక్క గ్రామాలలో వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇతనికి భార్య ,కూతురు కుమారుడు కలడని ఆరోగ్యం సరిగా లేక మానసిక స్థితి సరిగా లేదని తెలిపారు. బిస్కెట్ కలర్ చొక్కా ధరించి లుంగీతో ఉన్నాడని ఎవరికైనా ఆచూకీ తెలిస్తే బుక్కపట్నం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు..

గ్రామాల్లో విభేదాలు సృష్టించడం మంచిది కాదు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి భిదానపల్లి గ్రామానికి చెందిన

మల్బరీరైతు రామాంజనప్ప మల్బరీషెడ్డును పరిశీలించిన పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామాల్లో విభేదాలు సృష్టించకుండా గ్రామాల్లో కలిసిమెలిసి ప్రశాంతంగా ఉండేటట్లు అధికారపక్షం కృషి చేయాలని, వైకాపా ప్రభుత్వం అధికారం రాగానే గ్రామాల్లో విభేదాలుసృష్టించి కేసు నమోదు చేస్తున్నారని బి కే పార్థసారథి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, ఎస్ నరసింహులు, చిన్నప్పయ్య,మురళి,వెంకటేష్ పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని భోగసముద్రం చెరువులో 27వ తేదీ సాయంత్రం చేపల వేటకు వెళ్లిన భక్తర్ వలి(42)ఇతను కుమ్మరదొడ్డి నివాసి అకస్మాత్తుగా కాలుజారి చెరువులో పడిపోవడంతో మృతి చెందారు. ఇతడు గత రెండు రోజుల క్రితం నుంచి ఎంత వెతికిన ప్రయోజనం లేకపోవడంతో భార్య ఆయేషా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని వెతకడం ప్రారంభించిన బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో శవం బయటికి తేలడంతో పోలీసులు గుర్తించారు. అనంతరం ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,ఇతను ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఇతని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి శవ పంచనామ చేయించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థిని సాయికుమారికి నివాళి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మైనర్ బాలికను వేధింపులకు గురిచేసి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. చెన్నే కొత్తపల్లి మండలం కోటంపల్లి గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల మైనర్ బాలిక మానసిక బేధింపులకు తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈ విషయము తెలుసుకున్న ఆయన బుధవారం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ దళిత విద్యార్థిని మృతి బాధాకరమన్నారు. విద్యార్థిని చావు కు కారుకులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించారు. ధైర్యంగా ఉండండి మీకు తప్పక న్యాయం జరుగుతుందని, అందుకు అండగా మేము ఉంటామని ఆయన వారికి భరోసా ఇచ్చారు.

పట్టణ ప్రజలకు అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని గాయత్రి మిల్క్ డైరీ ఏజెంట్గా ఉన్న మునిస్వామి ఇటీవలే మృతి చెందడం జరిగింది. బుధవారం వారి రెండవ వర్ధంతి సందర్భంగా మునిస్వామి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా మిత్ర హోటల్ ముందర భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతి చెందిన మునిస్వామి మంచి వ్యక్తిగా అందరికీ సుపరిచితుడై మంచి గుర్తింపును తెచ్చుకున్నాడని, అటువంటి వ్యక్తి లేకపోవడం మాకెంతో బాధాకరమని తెలిపారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఇటువంటి అన్నదాన కార్యక్రమం కు స్పందన రావడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాదాపు 500 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి తూరకలాపట్నం గ్రామస్తుల ఆధ్వర్యంలో బుధవారం ఎల్బిబి నగర్ బైలాంజనేయ స్వామి మహా కుంభ సంప్రోక్షణ ధ్వజస్తంభ నాగశిల మరియు శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ మంత్రి పెనుగొండ శాసనసభ్యులు మాలకొండ శంకర్ నారాయణ, వైఎస్ఆర్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో పెనుగొండ మాజీ ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా దేశ అధ్యక్షులు బికె పార్థసారధి, ప్రజా పరిధిలో మాజీ ప్రజాప్రతినిధులు స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉద్యోగులు యూనిఫామ్ ధరించాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: సచివాలయ ఉద్యోగులు యూనిఫామ్ ఖచ్చితంగా ధరించాలని జిల్లా కలెక్టర్ వి.బసంత్ కుమార్ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని గుడిపల్లి గ్రామ సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనం పూర్తయ్యే దశలో ఉందని, దానిని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రం భవనం పూర్తికాగా సిద్ధం చేయాలన్నారు. సచివాలయ పరిధిలో చేపట్టాల్సిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుకు సంబంధించి సర్వే ని వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా

కలెక్టర్ సచివాలయంలో రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ గిరిజమ్మ నాగరాజు రావ్, పంచాయతీ సెక్రెటరీ నాగార్జున రెడ్డి సచివాలయ ఉద్యోగులు బాలకృష్ణ, శ్రీదేవి, భారతి, నాగజ్యోతి, అశ్వర్థ, గీతమ్మ ,శివ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకులకు ఎన్నికల కోడ్ వర్తించదా...?

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ నందు బుధవారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మంగమ్మకు అభినందన సభ సన్మాన సభ ఏర్పాటు సందర్భంగా పట్టణంలో అనేక కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఫ్లెక్సీలను చూపిస్తూ అధికార పార్టీ నాయకులకు ఎలక్షన్ కోడ్ వర్తించదా, పాలక పక్షానికి ఒక చట్టము, ప్రతిపక్షానికి ఒక చట్టం మేము గత 20 రోజుల నుంచి అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల బడుగు బలహీన వర్గాలు చిన్న వ్యాపారాలకు కూలి పనుల చేసుకునే వారికి కడుపు నింప అన్నము పెడుతుంటే వాటి మీద ఎన్నో ఆంక్షలు పెట్టారని, అన్నము పెట్టడానికి ఎలక్షన్ కోడ్ ఉంటుందని అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికార పార్టీ నాయకులకు వారి యొక్క నాయకుల ఫోటోలను ముద్రించి ఇలా ఫ్లెక్సీలు వేయడం ఎంతవరకు సబబు అని కనీసం ఎన్టీఆర్ బొమ్మకు ముసుగు వేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బొమ్మకు ముసుగు వేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ నూతనంగా ఎంపికైన మంగమ్మ ఫోటోలను ముద్రించి ప్రచురించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. చట్టం అందరికి ఒకేలా ఉండాలని అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని ఆమె తెలిపారు.

ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో రుణపడి ఉంటాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు బుధవారం వంశిక ఫంక్షన్ హాల్ నందు నూతనంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మంగమ్మ ఏకగ్రీవం కావడంతో ఎమ్మెల్సీగా ఎన్నికై నందున ఆమెకు పెనుకొండ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందన సభ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని అభినందన సభలో మాట్లాడారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం రాజ్యాంగంన్ని రచించిన అంబేద్కర్ కూడా కలలుకని ఉండడని, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇన్ని పదవులు ఇస్తారని, రాజ్యాధికారాన్ని బడుగు వర్గాలకు అందజేస్తాడని, అలాగే అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారాన్ని కల్పించే విధానంలో జగన్మోహన్

రెడ్డి అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా స్థానిక సంస్థలలోనూ మరియు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎంపీ స్థానాలలోనూ అన్ని వర్గాలకు ప్రాతినిత్యం వచ్చే విధంగా చూస్తున్నాడని, ఇటువంటి ముఖ్యమంత్రిని ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక లేనిపోని నిందారోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నుంచి ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు.

ఫలితాలలో విద్యార్థుల హవా

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఎస్కే యూనివర్సిటీ ప్రకటించిన ఫోర్త్ సెమిస్టర్ ఫలితాలలో పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల కరెస్పాండెంట్ చాంద్ బాషా ప్రిన్సిపాల్ ఫణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ బీఎస్సీ నందు ఏ ఉమేరా కన్సం 97 శాతము, జయలక్ష్మి 97 శాతము,గీతాంజలి చందన 92 శాతం, షబ్బీర్ అహ్మద్, ఇందు, శిరీష, షఫియా కౌసర్ లు 90 శాతం, హేమలత 88 శాతము, పూజ ప్రభావతి 87 శాతం, గాయత్రి 86 శాతం,పూర్ణిమ జగదీష్ 85 శాతం, వీరే కాక మరెందరో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపుని తెచ్చారని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కూడా కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

నేత్రదానం...కంటి వెలుగును ఇస్తుంది

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేత్రదానం మరో ఇరువురికి కంటి వెలుగును ఇస్తుందని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కే.చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రామ్ నగర్ లో నివసిస్తున్న జింక శ్రీనివాసులు, గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు విశ్వ దీప సేవా సంఘం వారు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో, మృతుని నేత్రాలను ఇవ్వడానికి వారు సుముఖం తెలియజేయడంతో, జిల్లా అంతత్వ నివారణ టెక్నీషియన్ అధికారి ప్రదీప్ నేత్రాలను విజయవంతంగా సేకరించడం జరిగింది. ఇందుకు సహకరించిన నేత్రదాత భార్య పార్వతి, కుమారుడు మోక్షిత్, కుమార్తె మౌనిక ,తమ్ముడు బాబు, చిన్నాన్న జింక కేశవ నారాయణ లకు సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం సభ్యులు మాధవ, ప్రభాకర్ రెడ్డి, టిసి శేఖర్ రెడ్డి, దాసరి బాబు, నాగార్జున, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పతనం ఖాయం

విశాలాంధ్ర-బుక్కపట్నం: నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రతో

వైసీపీ పతనం ప్రారంభమైందని సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. 31 వ రోజు నారా లోకేష్ చిత్తూరు జిల్లాలో చేపడుతున్న పాదయాత్రలో సామకోటి ఆదినారాయణ సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 వ రోజు నారా లోకేష్ తో కలిసి 400 కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పెద్ద ఎత్తున యువత పాల్గొంటున్నారని, ఈ పాదయాత్రతో వైసీపీ పతనం ఖాయమని తెలిపారు. ఈ పాదయాత్రలో టిడిపి నాయకులు సుధాకర్, మల్లికార్జున, సూర్య వర్ధన్, వెంకట రాముడు,సురేష్ పాల్గొన్నారు.

దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామంలో దాదాపు కోటి పది లక్షలతో నిర్మిస్తున్న శ్రీ రామస్వామి దేవాలయం నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకటరెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముసలి రెడ్డి, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి లకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, ఎం నారాయణ, ఎన్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

భక్త జన రక్షకుడు ఉగ్ర నరసింహుడు...పవిత్రకు నిలయం ఖాద్రి క్షేత్రం

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కదిరి: దేశంలోనే నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన క్షేత్రాలన్నీ గుట్టలపై జనావాసాలకు దూరంగా ఉంటాయి. మైదాన ప్రాంతంలో పట్టణ నడి ఒడ్డున ఉన్న క్షేత్రం ఇదొక్కటే. మిగిలిన ఆలయాలలో నారసింహుడు దేవేరుల సమేతుడై కనిపిస్తాడు. పైగా స్వామి మూలవిరాట్ కు ఓ ప్రత్యేకత ఉంది. నిత్యం అభిషేకం అనంతరం విగ్రహానికి చెమటలు పడుతుందని ప్రతీక. దేశంలోని నవనారసింహ క్షేత్రలో ఒకటైన ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతాయి. ఏటా ఫాల్గుణ మాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది. పక్షం రోజుల్లో శ్రీవారు రోజుకో అవతారంలో దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహిస్తారు. భక్త ప్రహ్లాదుడితో కలిసి ఉన్న ప్రసన్న లక్ష్మి నరసింహ స్వామిని కదిరిలో మాత్రమే చూడగలం. ఖాద్రీ లక్ష్మీనరసింహుడు ప్రహ్లాదుని నమ్మకాన్ని నిలిపేందుకు స్థంభం నుంచి ఉగ్రరూపుడై ఉద్భవించాడు. భగవంతుని పట్ల చులకన భావం కలిగిన హిరణ్యకశివుని దురహంకారాన్ని అనచేందుకు అతని తనయుడి మొరాలకించిన మహా విష్ణువు నర సింహా రూపం దాల్చడు.తన భక్త శిఖామనికి ప్రసన్నుడై య్యాడు. హిరణ్య కసిపుని సంహార అనంతరం శ్రీ ఖాద్రీ క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి వసంత వల్లభుడు ప్రహాద సమేతుడై భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దక్షిణ భారతదేశంలో నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన ఖాద్రీ క్షేత్రంలో నిత్య పూజ కైంకర్యాలతో దేదీవ్యమానమై భక్తుల పూజలందుకుంటున్నారు. స్వయంబుగా కొలువుతీరిన స్వామి క్షేత్రం పవిత్ర నిలయమై వర్ధిల్లుతోంది. పుణ్య తీర్థాలలో సప్త ఋషులు తపమాచరించి దైవానుగ్రహం పొందారని స్థల పురాణం చెబుతుంది. అంతటి పుణ్యక్షేత్రమైన కదిరిలో ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి అంకురార్పణలతో మొదలవనున్నాయి.

నేటి నుండి మార్చి16వరకు తిరునాళ్ళు....శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అంకురార్పణతో ప్రారంభం కానున్నాయి.3న శ్రీవారి కల్యాణోత్సవం, 4న హంస వాహనం, 5న సింహ వాహనం, 6న హనుమంత వాహనం, 7 బ్రహ్మ గరుడ సేవ, 8న శేష వాహనం(కదిరి పున్నమి) 9 సూర్యప్రభ చంద్రప్రభ వాహనం,10న మోహిని ఉత్సవం, 11న ప్రజా గరుడ సేవ 12న గజవాహనం 13 బ్రహ్మ రథోత్సవం(తేరు) 14 అలుకోత్సవం, అశ్వవాహనం, 15 తీర్థవాది, 16. పుష్ప యాగోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోవాలని, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఐసిడిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వంద శాతం స్థిరమైన అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అంగనవాడి కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు భోజనం చేసిన తరువాత, ప్రతి ఒక్కరి హాజరు నమోదు కచ్చితంగా చేయాలన్నారు. ఎప్పటికప్పుడు హాజరు అప్ డేట్ చేయాలన్నారు. ఈ విషయమై నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి, నోడల్ అధికారి గాయత్రి, సూపర్ వైజర్లు, సిపిడిఓలు పాల్గొన్నారు.

పురపాలక పన్నులు సకాలంలో చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పురపాలక పన్నులను సకాలంలో అందరూ చెల్లించాలని కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ పనులు, టెంపరరీ ఎంక్రోచ్మెంట్ పనులను తాము తెలిపిన ప్రదేశాలలో సత్వరమే చెల్లించి రసీదు పొందాలని వారు తెలిపారు. ఈనెల మా శాంతం లోగా పన్నులను చెల్లించని ఎడల సంవత్సరానికి 24 శాతం అపరాధ అపరాధ రుసుము వడ్డీతో చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న వారి కొళాయి కనెక్షన్లు తొలగించి, చట్టపరమైన పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పన్నులను మున్సిపల్ ఆఫీసు నందు ,పార్థసారథి నగర్ రెండవ సచివాలయం, ఎల్పి సర్కిల్ నందు గల సచివాలయం ,గీత నగర్ యందు గల సచివాలయములలో చెల్లించాలని వారు సూచించారు. కావున పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపల్ అభివృద్ధికిసహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

ఘనంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 27వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు అయినా సందర్భంగా పుష్కరణోత్సవము, కుంభాభిషేకము కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు వెంకటేశులు(చిట్టి)గౌరవ అధ్యక్షులు గడ్డం పార్థసారథి,ఉపాధ్యక్షులు కాచర్ల నారాయణస్వామి, బంధనాదం ప్రకాష్, బండి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బందనాథం చిన్నికృష్ణ,సహాయ కార్యదర్శి బండి నాగరాజు, కోశాధికారి బంధనాదం వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూడవరోజు బుధవారం అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలను అర్చకులు అనిల్ ,తదితర అర్చక బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల వైద్యాధికారి రాజేంద్ర ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం మరియు బేటి బచావో బేటి పడావో పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి నగరపురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ ముదిగుబ్బ బస్టాండ్ కూడలి నందు మానవహారం ఏర్పడి అక్కడ మహిళల ప్రాముఖ్యత గురించి, బాల్యవివాహాల నిర్మూలన పైన, లింగ వివక్షత నిర్మూలన చట్టం, దిశా చట్టం, పోక్సో చట్టం పైన డాక్టర్ రాజేంద్ర ప్రసంగించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, పీ హెచ్ యన్ , సూపర్వైజర్లు, విలేజ్ క్లినిక్ సిహెచ్ఓ లు, మేల్ హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయం హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ సిబ్బంది ,మహిళా పోలీసులు పాల్గొనడం జరిగింది.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పార్థసారధి నగర్ రేగాటిపల్లి గేట్

దగ్గర ఉన్న సచివాలయంలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం జరిగిందని శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.ం ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సిఐ రాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారథి ,కౌన్సిలర్లు కేత లోకేష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, తొగట వీర క్షత్రియ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శంకర యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా రక్తదానం మిన్నాని, రక్తదానం చేయడం వలన ఎన్నో ప్రాణాలు నిలుస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం చౌడేశ్వరి దేవి సేవాసమితి వారు నిర్వహించడం పట్ల వారు అభినందించారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో నూరు మంది రక్తదానం ఇవ్వడం జరిగిందని వారు ప్రకటించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని కల్లూరు- చోళసముద్రం జాతీయ రహదారిలో బోలేరో వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణ చెందారు. బుధవారం ఉదయం చోళసముద్రం గ్రామానికి చెందిన కేశవప్ప (54) తో మరో ముగ్గురు జాతీయ రహదారి పక్కన వున్న గుంతలో చేపలు పట్టారు. పట్టిన చేపలను కేశవప్ప రోడ్డు పక్కన శుభ్రం చేస్తున్నారు. అయితే గుర్తు తెలియని బొలేరో వాహనం చోళసముద్రం నుండి మడకశిర వైపు వెళుతు చేపలు కడుగుతున్న కేశవప్పను ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం చూసిన వెంటనే చోళసముద్రం గ్రామానికి చెందిన ఎస్.మూర్తి బోలేరోను వెంబడించగా వాహనం తగలడంతో కాళ్లు చేతులకు గాయాలు అయ్యాయి. ఈ విషయంను అక్కడున్న వారు జాతీయ రహదారి అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వాహనం అక్కడికి చేరుకుని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరారి అయిన బోలేరో వాహనం కోసం గాలిస్తున్నారు.

పశువులకు నివారణ టీకాలు

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని కె. పూలకుంట గ్రామంలో బుధవారం మండల పశు వైద్యదికారి మల్లికార్జున అధ్వర్యంలో 80 పశువులకు గాలి కుంటవ్యాధి టీకాలును వేశారు. కార్యక్రమం ను జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాధికారి రామచంద్రా, ప్రాంతీయ పశు వైద్య సహాయ సంచాలకులు శివప్రసాద్ రాజు,పరిశీలించి తగు సలహాలు తెలియజేశారు.